నమాజులు మాత్రమే. వారు దాని మూలమును అర్థము చేసుకోరు. ఇదెంతో విచారించదగ్గ విషయము. కనుక మనలోని ప్రతి ఒక్కరు తమ స్థితిని పరిశీలించుకోవలసిన అవసరమున్నది.

కొన్ని జమాఅతులలో నమాజుల సమయమున మంచి హాజరీ యుండును. కాని ఎవరిదో ఒకరిది ఏదో ఒక నమాజ్ తప్పిపోవుచుండును. కొందరు ఎప్పుడో ఒక సారి ఏదో ఒక నమాజ్ చదవరు. దీనికి ఒక కారణము జమాఅత్ వ్యవస్థ ఇటువైపు శ్రద్ధ కలిగించకపోవడమే. వ్యవస్థకు ఇతర ప్రాధాన్యతలు గలవు. మొదటి విషయమేమనగా నా ఖుత్బాలు ప్రతి ఒక్కరు వినవే వినరు. వంద శాతం వింటున్నారని అనడం పొరపాటగును. వినినను ప్రతి సారి గుర్తు చేయించడం జమాఅత్ వ్యవస్థ కర్తవ్యము. సంస్కరణ వైపు శ్రద్ధ యుండాలనే వ్యవస్థ ఏర్పాటు చేయనైనది. కొద్ది రోజుల క్రితం ఇక్కడి ఒక జమాఅత్ కార్యవర్గముతో భేటి జరిగినది. నేను సదర్‌గా బాధ్యతలు చెపట్టిన తరువాత ఆర్థిక వ్యవస్థ వైపు చాలా శ్రద్ధ చూపితినిని సదర్ గారనిరి. ఇప్పుడు మేము ఇందులో చాలా వేగంగా ముందుకు వెళ్లుచున్నాము. బదులుగా నేనిట్లంటిని. మీరు చేసిన ఈ కృషి మంచిదే. కాని ఒక విశ్వాసికి ప్రాథమిక విషయమైన, విధిగావించబడిన నమాజ్ కొరకు మీరేమి కృషి చేసినారు? దీని గురించి మౌనమే మిగిలెను. ఫజ్ర్, ఇషా నమాజులలో హాజరి గురించి నేను అడిగిన దాని ప్రకారము, పరిశీలించగా తెలిన సంఖ్యలు చాలా మంచిగానే యుండెను. కాని వ్యవస్థ ప్రయత్నము ఇందులో ఏమియును లేకుండెను. ఆనందము, ఉత్సాహముతో నమాజ్ చదివేవారు ఏర్పడినచో ఆర్థిక వ్యవస్థ దానంతట అదే మెరుగుపడును. ఎందుకనగా దైవభీతి ప్రామాణికము పెరిగినప్పుడే ఆర్థిక త్యాగము వైపు శ్రద్ధ ఏర్పడును. ఇంతేకాక సాధారణ జగడములు, న్యాయ సమస్యలు కూడా చాలా వరకు పరిష్కారమగును. ఇంతే కాక అందరు సరిగ్గా నమాజులు చదవడం మొదలు పెట్టినచో ఇతర శాఖలు కూడా క్రియాశీలకమగును. ప్రపంచ సాధారణ స్థితి ఎట్లున్నదనగా చాలా వేగంగా యుద్ధము, వినాశము వైపు దూసుకెళ్లుచున్నది. యుద్ధము మొదలైనచో ఏమి జరుగును, మేము ఏమి చేయవలెను ? అని చాలా మంది వ్రాస్తుంటారు. వారికివ్వబడుచున్న సమాధానమేమనగా ఈ ప్రమాదముల నుండి తప్పించుకోదలచినచో హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు మహిమాన్వితుడైన అల్లాహ్‌ను ప్రేమించవలెను. ఈ ప్రేమకు ఒకటే పద్ధతి గలదు. అనగా నమాజులను, తమ ప్రార్థనలను అతని ఆదేశము మేరకు మార్చుకొంటూ ఆనందము, ఉత్సాహముతో సలుపుటకు ప్రయత్నించవలెను.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అన్యారాధన దేవునితో సంబంధమును తెంచుకొనుటయే. దైవ ఏకత్వ ఆచరణకు సాక్ష్యము నమాజే. దైవ ఏకత్వమును నోటితో ప్రకటించిరి. దానిని ఆచరణాత్మకంగా ప్రకటించుట అంటే నమాజ్ సలుపుటయే. నమాజ్ దైవ ఏతక్వము ఒక్కటే. ఎందుకనగా దైవ ఏకత్వ ఆచరణ ప్రకటనయే నమాజ్. నమాజ్‌లో వినమ్రత స్ఫూర్తి, నిగర్వి హృదయము లేనప్పుడే అది అశుభం, నిరర్థకం అగును. ادعونی استجب لکم - అనగా నన్ను యాచించుము నేను సమాధానమిత్తునను దుఆ కొరకు ఈ నిజమైన స్ఫూర్తి అవసరముండును. ఈ దుఃఖము, భక్తిలో నిజమైన స్ఫూర్తి లేనిచో అది నోటి మాటలే అగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దుఆలో వినమ్రత, విధేయత యున్నప్పుడే అల్లాహ్ తఆలా ఆమోదించునని నేనింతకు ముందు చెప్పినాను. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మానవుని హృయదము ఇతరులతో పవిత్రమైనప్పుడు అది ఐచ్ఛికంగా దేవుని చెలిమ వైపు ప్రవహించును. అప్పుడు దైవేతరుని నుండి పూర్తిగా తెగతెంపులు చేసుకొనును. అప్పుడు దేవుని అనురాగము అతనిపై పడును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దేవుని ప్రేమ మానవుని హృదయంపై పడినప్పుడు పాపము దహనమై అంతమైపోవును. తద్వారా నమాజులలో శాశ్వతంగా ఆనంద స్థితి ఏర్పడును. మా నమాజులలో మాకు ఆనందము

